APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 06 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 274 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



రసాయన ఎరువుల వాడకం తగ్గాలి

2 లో..



అంబర్‌పేట, బిహెచ్ఇఎల్ ఫ్లై ఓవర్లకు మోక్షం

2 లో..



## అన్నదాతల మరణాలు ప్రభుత్వ హత్యలే

- సర్కారు తీరుపై హరీష్‌రావు ఆగ్రహం
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు
- ఇవన్నీ ప్రభుత్వ హత్యలుగానే గుర్తించాలి
- ఎక్కడా ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు
- అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి
- అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట- నీలగిరివార్త :**
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గు చేటుని విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల

మిగతా 2వ పేజీలో..

## రోడ్లతోనే అభివృద్ధి

- తెలంగాణ రోడ్ల నిర్మాణానికి కట్టుబడి ఉన్నా
- రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- రూ.3,900 కోట్ల పనులకు ప్రారంభం..
- నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి..
- కాగజ్‌నగర్ వేదికగా కేంద్రమంత్రి గడ్కరీ




**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని..అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ. 3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు- చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని,

మిగతా 2వ పేజీలో..

### కాశ్మీర్ - కన్యాకుమారికి రోడ్డు!

- హైవేల విస్తరణతో రోడ్డు ప్రమదాలు తగ్గుదల
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ :** కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694. 4కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని,హైవేల విస్తరణవల్ల

మిగతా 2వ పేజీలో..

### ఎన్నికలప్పుడే రాజకీయాలు

- కేంద్ర,రాష్ట్రాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి
- రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడిగించాలి
- కాగజ్‌నగర్ సభలో కేంద్రమంత్రి బండి సంజయ్



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ :** ఎన్నికల సమయంలోనే రాజకీయాలుంటాయని.. అభివృద్ధి విషయంలో కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని

మిగతా 2వ పేజీలో..




### గల్ఫ్‌లో ఉద్యోగం!

- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కే టోకరా
- కన్సల్టెన్సీపై పోలీసులు కేసు నమోదు

**వేములవాడ- నీలగిరివార్త :**
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఓ మహిళ కాల్ చేసిన ఘటన హాట్ టాపిక్‌గా మారింది. గల్ఫ్‌లో మంచి ఆఫర్ ఉందంటూ ఎమ్మెల్యేకు ఓ కన్సల్టెన్సీ మహిళ ఫోన్ చేసింది. నువ్వు ఎవ్వరికి ఫోన్ చేశావో తెలుసా అంటూ ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యేతో మహిళ వాగ్వాదానికి దిగింది. మహిళ తీరుపై సదరు

మిగతా 2వ పేజీలో..



### పెరుగుతున్న ఎండలతో జనం బెంబేలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణలో ఎండల తీవ్రత పెరుగుతోంది. అప్పుడప్పుడు వానలు పడినా ఎండలు మాత్రం తగ్గేదేలే అన్నట్లు దంచికొడుతున్నాయి. రానున్న రోజుల్లో మరింతగా విజృంభిచనున్నట్లు- వాతావరణశాఖ వెల్లడించింది. రాష్ట్రంలో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా.. మే 15 తర్వాత ఎండల తీవ్రత

మిగతా 2వ పేజీలో..

## రూపాయి కూడా అప్పు పుట్టని పరిస్థితి

- రాజకీయ ఉచ్చులో సమిధలు కావద్దు
- సమరం కాదు..సంయమనం కావాలి
- మీకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం
- కలసి పని చేస్తేనే తెలంగాణ బలపడుతుంది
- ఉద్యోగ సంఘాల సమ్మె ప్రకటనలపై సిఎం రేవంత్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఖజానా అంతంతమాత్రంగానే ఉన్నా.. ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని, అందుకు ఉద్యోగులు సమరం చేస్తారా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే

మిగతా 2వ పేజీలో..

## మిస్‌వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రత

- ఎక్కడా లోపం రాకుండా పటిష్ట ఏర్పాట్లు
- మే10నుంచి 31 వరకు పోటీలపై ప్రత్యేక చర్యలు
- చారిత్రక ప్రాంతాల్లో పర్యటించే వారికి సదుపాయాలు
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్-నీలగిరివార్త :**
మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రపంచస్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను

మిగతా 2వ పేజీలో..

### రేవంత్ రెడ్డి పలుసార్లు ఢిల్లీ వెళ్లేది

## ఈ పనుల కోసమేనా?

- రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై చర్చల నిమిత్తమా?
- రహదారుల విస్తరణకు ఆమోదాలు మిలిటరీ భూముల స్వాధీనానికి కృషి
- వికారాబాద్ జిల్లాలో నేవీ రాడార్ స్టేషన్, రీజినల్ ఎయిర్‌పోర్టులకు లైన్ క్లియర్
- ఢిల్లీ పర్యటనలతోనే ఇవి సుసాధ్యం.
- ప్రజాప్రతినిధులను కలుస్తున్న సీఎం
- ఉద్యోగ నేతలకూ అపాయింట్‌మెంట్
- అధికారులతో నగరంలోనే సమీక్షలు
- అప్పట్లో ఫామ్‌హౌస్‌కే పరిమితమైన ముఖ్యమంత్రి కేసీఆర్
- ఆ సమయంలో మంత్రులకూ దొరకని ప్రగతిభవన్ ఎంట్రీ!
- పలు సందర్భాల్లో వెనుదిగి వెళ్లిన మంత్రులు
- తనని కలిసేందుకు వచ్చిన ప్రజల్ని కలవడానికి ఇష్టపడని కేసీఆర్
- బీఆర్ఎస్ నేతలకు ఈ విశయాలన్నీ గుర్తుకు రావటం లేదా?
- ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న రాజకీయ పరిశీలకులు



**చెన్నూరి అన్వేషి - ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త :**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలకు వెళుతుంటారు! అలా వెళ్లినప్పుడే కేంద్ర ప్రభుత్వ ముఖ్యలను కలుసుకొని సమావేశమవుతున్నారు! ఫ్లైవోవర్లకు అవసరమైన మిలిటరీ భూముల్లో అనుమతులు సాధించగలుగుతున్నారు. నావీ రాడార్ కేంద్రం ఏర్పాటుకు కేంద్రాన్ని ఒప్పించగలిగారు! బీఆర్ఎస్ హయాంలో ఊసులేకుండా పోయిన రీజినల్ ఎయిర్‌పోర్టుల ఏర్పాటును పట్టా లెక్కిస్తున్నారు! కానీ పాజిటివ్ పనులు చూడటానికి ఇష్టపడకుండా ప్రతిదానినీ నెగెటివ్ కోణంలోనే చూడటం అలవాటైన బీఆర్ఎస్ నేతలు మాత్రం రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్లారో? లెక్కగట్టి తమ సామాజిక మాధ్యమాల్లో మీమ్స్ పెట్టించుకుంటూ వాస్తవాల్ని వాస్తవాలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేళ్ల అధికారం చలాయించింది. ఆ సమయంలో ప్రజాస్వామ్యయుతం గానే పరిపాలించారా? అనేది బేరీజు వేసుకోకుండా ఇప్పుడు పాలనపై తరచూ నోరు జారుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిజమే! ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలకు వెళుతున్నారు. అయితే.. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, పెండిగ్‌లో ఉన్న పనులకు మోక్షం కల్పించేందుకు ఈ పర్యటనల సందర్భంగా సీఎం కృషి చేస్తున్న విషయాన్ని గుర్తించేందుకు

మిగతా 2వ పేజీలో..

## ఇప్పుడే సమ్మె(స్యలు) వద్దు!

- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది
- ఉద్యోగ నియామకాలు చేపట్టాం.. కొత్త బస్సులు కొన్నాం
- అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం
- ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు
- ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన



**హైదరాబాద్- నీలగిరివార్త :**
కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ

మిగతా 2వ పేజీలో..

## వన్డేల్లో భారత్ అగ్రస్థానం




- 124 రేటింగ్ పాయింట్లతో ముందువరుసలో భారత్
- టెస్టుల్లో ఆసీస్‌దే పైచేయి!
- ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ జోరు

**నీలగిరివార్త స్పోర్ట్స్ :**
అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజా వార్షిక ర్యాంకింగ్స్ ప్రకారం భారతదేశం, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు అన్ని ఫార్మాట్లలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. మే 2024 నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లను 100 శాతం బేస్‌గా తీసుకుని, గత రెండు సంవత్సరాల మ్యాచ్‌లను 50 శాతం విలువతో లెక్కించి విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ టీ20, వన్డే ఫార్మాట్లలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఆస్ట్రేలియా తన సింహాసనాన్ని మళ్లీ కైవసం చేసుకుంది. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ విజేత అయిన ఆస్ట్రేలియా 126 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ ఫార్మాట్‌లో నంబర్ వన్ జట్టుగా ఉంది. ఇది రెండవ

మిగతా 2వ పేజీలో..



# ఆ కుటుంబానికి, వారి పిల్లలకు దిక్కెవరు? భాధ్యత ఎవరిదీ ?




నీలగిరి వార్త 05 మే ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున

పేరుకే మార్కాపురం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ సర్వజన జిల్లా ఆసుపత్రి. ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన జిల్లా కేంద్రం లోని రిమ్స్ ఆసుపత్రికి పంపిస్తున్నారు. ప్రతిరోజు సుమారు 500 కు పైగా రోగులు మార్కాపురం డివిజన్ లోని అన్ని మండలాల నుంచి వైద్యం కోసం సామాన్యులు వస్తున్నారు.కార్పొరేట్ ఆసుపత్రులలో చూయించుకునే ఆర్థిక స్తోమత లేని నిరుపేద లు గత్యంతరం లేక జిల్లా ఆసుపత్రి కి వస్తుంటే ఇక్కడ మాత్రం నిర్ధారణ పరీక్షలకు సంబంధించి సరైన ఎక్విప్ మెంట్ లేని కారణంగా వచ్చిన ప్రతి పేషెంట్ ను ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి కి పంపిస్తూ సామాన్య కుటుంబాల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారని పలువురు ఆసుపత్రి ఆవరణలో చెవులు కొరుక్కోవడం, రోదించటం పరిపాటి అయింది.

ఈరోజు ఒక మహిళ ఫినైయిల్ తాగగా ఆందోళన చెందిన కుటింబికులు మార్కాపురం ప్రభుత్వ సర్వే జన ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రాధమిక వైద్యం అందించిన తరువాత కండిషన్ గురించి డాక్టర్ ను అడిగితె ఒంగోలు రిమ్స్ కు తీసుకెళ్ళమని తెలిపారు. ఎందుకు, పరిస్థితి ఏమిటి? అని కుటింబికులు ఆవేదనతో అడుగగా ఆమెకు ఎండో స్కోపి చేయాలి అని ఇక్కడ ఆ పరీక్ష చేయటానికి ఎక్విప్ మెంట్ లేదన్నారు. మరి మార్కాపురం నుంచి ఒంగోలు కు వెళ్లే లోగ జరగరానిది ఏదైనాజరిగితే ఆ కుటుంబానికి, వారి పిల్లలకు దికకెవరు .అని వారు ప్రశ్నించారు. పేరుకేనా జిల్లా ఆసుపత్రి? ప్రైవేట్ ఆసుపత్రిలో ఉన్న ఎక్విప్ మెంట్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎందుకు లేదు? పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి ఇదేనా? ఇంతమంది డాక్టర్లు, ఇంతమంది సిబ్బంది, లక్షల్లో జీతాలు, పెద్దపెద్ద భవనాలు, దేని కోసం? ఎవరికోసం? పేదవాని ప్రాణం అంటే ఇంత చులకనా? పెద్ద పెద్ద నాయకులు, ఉన్నత అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నట్టు? నిరుపేదలకు మన మార్కాపురం లో వైద్యం లేదా? ఏమిటి ఈ దుస్థితి.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

జఫర్ గడ్ మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి కౌసల్య మరణించడంతో ఆమె భౌతిక కయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి పార్థివాదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్గ సామాజిక జమిలి పోరాటాలే సమస్యలకు పరిష్కారం

**ఓంకార్ అనుసరించిన ఆదర్శ రాజకీయాలే నేటి తక్షణ అవసరం.**

**శత జయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎంసిపిఐ(యు) నేతలు.**




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

దేశంలో పెరిగిపోతున్న అసమానతలకు వర్గ సామాజిక ఐక్య పోరాటాలే పరిష్కారం చూపుతాయని ఈ క్రమంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ఆచరించిన ఆదర్శ రాజకీయాలే నేటి తక్షణ అవసరమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోనె కుమారస్వామి హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. ఈరోజు వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్లో ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ ప్రచార వాల్ పోస్టర్లను పార్టీ రాష్ట్ర జిల్లా నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక అంతరాలు పెరిగిపోయి నూటికి 70 శాతం మంది ఎంత శ్రమపడిన కనీస అవసరాలు తీరలేని స్థితికి నెట్టి వేయబడుతున్నారని పాలకుల దోపిడీ విధానాలు కార్పొరే ట్ పెట్టుబడుదారి శక్తుల దోచుకునే పద్ధతులు రోజురోజుకీ విస్తృతం అవుతున్నాయని మరోవైపు కులం మతం ప్రాంతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి వైశాల్యాలను సృష్టిస్తున్నారని మభ్యపెట్టే హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని అందరికీ సమానంగా దక్కాల్సిన సంపద కొద్దిమందికే చెందుతున్నదని ఇలాంటి పరిస్థితులలో ఆదర్శవంతమైన రాజకీయాలు శ్రమజీవుల కోసం పాటుపడే నేతలు మార్క్సిజం లెనినిజం పునాదుల మీద మరింత శక్తిని కూడగట్టుకుని పనిచేయాలని అందుకు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ఆశయాలను ఆచరణను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అందులో భాగంగా కామ్రేడ్ ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవం సందర్భంగా మే 12న మచ్చాపూర్ స్తూపం వద్ద ప్రారంభ సభ నిర్వహిస్తున్నట్లు ఈ సభకు కమ్యూనిస్టు వామపక్ష సామాజిక రాష్ట్ర నేతలు కవులు కళాకారులు హాజరవుతారని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి కేంద్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు నర్ర ప్రతాప్ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంబ బాబూరావు నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా నాయకులు ఐతం నాగేష్ ఎగ్గని మల్లికార్జున్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చిన చట్టం భూ భారతి చట్టం

**ఎమ్మెల్యే నాగరాజు .**

**భూభారతి చట్టంలోని అప్పీలు ద్వారా భూ సమస్యల పరిష్కారం**

**బండవుతాపురం, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సుల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారితో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనలో భాగంగా రైతుల కోసం గ్రామాలకు తరలివచ్చిన అధికారులు.**




వర్ధన్నపేట నీలగిరి వార్త.

భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా వరంగల్ జిల్లాలోని వర్షన్నపేట మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి, సోమవారం మండలంలోని బండవుతాపురం, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భూ భారతి రెవెన్యూ సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి,రైతులు సమర్పించిన దరఖాస్తు లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంత య్యాయని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు..గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకు వచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి అవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చే దని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలి పారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవ కాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీ లించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అం దజేయనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. అలాగే మీకు ఏ సమస్య నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్య లేని మండలం గా వర్ధన్నపేటను తీర్చిదిద్దాలని అధికారులకు పిలుపునిచ్చారు. వర్షన్నపేట మండలంలోని 12 రెవిన్యూ గ్రా మాల్లో ఈ నెల 5 నుంచి 14వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు రెండు బృందాల ద్వారా సదస్సుల్లో రైతులు, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులు అనంతరం ఒక నెల సమయం లోపల భూ సమస్యలన్నీ భూభారత చట్టంతో పరిష్కరిస్తామ న్నారు. భూ సమస్యల కోసం ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు, సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యను పరి ష్కరిస్తారన్నారు. ఏలాంటి భూ సమస్యలైనా సత్వరమే పరిష్క రించాలన్నారు. రైతులు భూభారతి చట్టంలోని నియమాలన్నిటి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు తీసుకోవడానికి రెవెన్యూ సదస్సులలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను వర్ధన్నపేట మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ విజయసాగర్, మార్కెట్ ఛైర్మన్ వెంకటయ్య ప్రజా ప్రతినిధులు, రెవిన్యూ అధికారులు, రైతులు తదితరలు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ సంస్థాగత సన్నాహక సమావేశం

తొర్రూర్ నీలగిరి వార్త.




పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.

పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అత్యధిక అప్పులు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో స్థానిక శాసనసభ్యులు యశస్విని రెడ్డి ఆద్వర్యంలో నిర్వహిం చిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ..... కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎలాంటి పదవులైన ముందుగా పార్టీ కోసం పనిచేసిన వారికే దక్కుతాయని అన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అత్యధిక అప్పులు చేశారన్నారు. అయిన ప్పటికీ ఆ అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే అభి వృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని ఎంపీ తెలియ జేసారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసిన అప్పుల కుప్పకి రాష్ట్రనికి ఇప్పుడు ఎక్కడా అప్పు పుట్టడం లేదన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీకి ఉన్న బలం అవినీతి సొమ్ము ఒక్కటే అని ఆ బలంతోనే సోషల్ మీడి యా ద్వారా కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నా రని విమర్శించారు. బీఆర్ఎస్ బీజేపీ అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీ ఆర్ ఎస్ పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. వరంగల్ జిల్లాలో దాదాపు 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఎన్నో సమస్యలను రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఇప్పుడు పరిష్కరించుకుంటున్నామని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. మామునూరు ఎయిర్ పోర్టు, కోచ్ ఫ్యాక్టరీ, టెక్స్ టైల్ పార్క్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే సాధ్యమైందని ఎంపి స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, రైతులకు 2 లక్షల దాకా రుణమాఫీ వంటి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని మరింత పట్టిష్టం చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త ఒక్కో సైనికుడిలా పని చేయాలని అన్నారు. పాలకుర్తి శాసన సభ్యురాలు నాకు అత్యంత ఆత్మీయురాలని ఎంపీ అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. వారికి మరింత బలం చేకూర్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, భరత్ చంద్రారెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, జనగామ జిల్లా అబ్జర్వర్లు అద్దంకి దయాకర్ రావు, బక్కిని లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లా అబ్జర్వర్లు నాగేశ్వరరావు, రవళి రెడ్డి, వరంగల్ జిల్లా అబ్జర్వర్లు అమిర్ అలీ ఖాన్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నిజాన్ని నిర్భయంగా ప్రచురించండి: ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:



జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా తమ పత్రికల్లో ప్రచురించాలని ఎమ్మెల్యే కోరం కనుకయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని ఇల్లందు ప్రజా ప్రశ్నించే గొంతుక నూతన ప్రెస్ క్లబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలి స్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేయాల న్నారు. నిజాన్ని నిర్భయంగా వెలికి తీసే జర్నలిస్టులకు ప్రభు త్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి మంచి వేదిక ఏర్పాటుచేసుకోవడం శుభ సూచికమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజ ల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీ, రైతులకు రుణమాఫీ రైతు భరోసా, సన్న బియ్యం మొదలైన పథకాలు ప్రజల్లోకి ప్రసార మాధ్యమాలైన పత్రికల్లో ప్రచురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అనంతరం ప్రెస్ కార్యవర్గం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ యాదవ్, గౌరవ అధ్యక్షుడు పసుమర్తి లక్ష్మణరావు, ప్రధాన కార్య దర్శి శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు కడారి నటరాజ్, కోశాధికారి కాపు సురేష్ బాబు, ప్రచార కార్యదర్శి సలీం, కార్యదర్శులు జహారా భీ, రాజశేఖర్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




# నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:

ఇల్లందు ఆర్టీసీ డిపోలో రెండు నూతన బస్ సర్వీసులను సోమవారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారం భించారు. అనంతరం ఆర్టీసీ బస్ లో కొంత దూరం ప్రయాణించారు. ఒక బస్ ఇల్లందు నుండి కొత్తగూడెం పాల్వంచ మీదుగా మణుగూరు కు, మరో బస్ ఇల్లందు నుండి కొత్తగూడెం సత్తుపల్లి వరకు నడపనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అదేవిధంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిపో

# హైకోర్టు న్యాయమూర్తి మృతి పట్ల న్యాయవాదుల సంతాపం




**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి గిరిజ ప్రియదర్శిని మృతి పట్ల సోమవారం వేములవాడ బార్ అసోసియేన్ ఆధ్వర్యంలో బార్ హాల్లో న్యాయవాదులు రెండు నిమిషములు మౌనం పాటించి నివాళులు అర్పించారు. న్యాయమూర్తి మృతితో 33 జిల్లాల్లో కోర్టు విధులను హైకోర్టు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ నేరెళ్ల తిరుమల గౌడ్ పొత్తూరు అనిల్ కుమార్ గుడిసె సదానందం వేముల సుధాకర్ రెడ్డి విద్యాసాగర్ రావు కిషోర్ రావు కటకం జనార్ధన్ నక్క దివాకర్ పంపరి శంకరయ్య గుజ్జె మనోహర్ తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాను వణికించిన భూకంపం

### రిక్టర్ స్కేల్ పై భూకంప తీవ్రత 3.9గా నమోదైనట్లు సమాచారం






**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాను భూకంపం వణికించింది. జగిత్యాల రాజన్న సిరిసిల్ల వేములవాడతో పాటు చందుర్తి బోయిన్పల్లి కోనరావుపేట రుద్రంగిలో సోమవారం సాయంత్రం 6 గంటల 47 నిమిషాలకు భూమి కనిపించింది. సుమారు ఐదు సెకండ్ల పాటు భూమి కంపించడంతో ఏం జరుగుతుందో అర్థం కాక ప్రజలు భయాందోళనకు గురయ్యారు భూమి కనిపించడంతో ఇంట్లోని వస్తువులు చిన్నపాటి కుదుపులకు గురయ్యాయి స్వల్ప భూకంపం కారణంగానే భూమి కనిపించినట్లుగా స్పష్టమవుతుంది. అయితే ఈ భూకంపం తీవ్రత జిల్లా వ్యాప్తంగా ఉన్నట్లుగా సమాచారం. అయితే.. రిక్టర్ స్కేల్ పై భూకంప తీవ్రత 3.9గా నమోదైనట్లు సమాచారం. తెలిచింది.

# శ్రీ చైతన్య పాఠశాలకు పర్మిషన్ లేదు




**దేవరకొండ నీలగిరి వార్త**

శ్రీ చైతన్య పాఠశాలకు పర్మిషన్ ప్రభుత్వం నుండి రాలేదని ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. దేవరకొండ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దేవరకొండ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గం కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలకు పర్మిషన్ లేదు, ఆ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి మోసపోతున్నారు .కార్పొరేట్ విద్య పేరుతో రంగురంగుల బ్రోచర్లతో, ఐపీఎల్, ఐఐటి,స్పార్క్ బ్యాచ్ అనే వివిధ రకాల పేర్లతో పర్మిషన్ లేకుండానే తల్లిదండ్రులను మోసం చేస్తూ దేవరకొండ ప్రాంతంలో విద్యను వ్యాపారం చేయడానికి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యం ఇప్పటికే అడ్మిషన్లు చేస్తున్నారని ఈ పాఠశాల ఓపెనింగ్ పర్మిషన్ ఫైల్ ని వెంటనే జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు తిరస్కరించాలని డిమాండ్ చేశారు, వాళ్ళు చూపెట్టే పాఠశాల బిల్డింగ్ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో కన్స్ట్రక్షన్ కాలేదు విద్యార్థులకు కావలసిన కనీస సౌకర్యాలు,మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాకుండా ఇప్పటికే అడ్మిషన్లు చేస్తూ లక్షల రూపాయల ఫీజులు,ర్యాంకుల కోసమే ఆలోచిస్తూ ఈ ప్రాంత పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడదామని కార్పొరేట్ ముసుగులో ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యం పర్మిషన్ ఫైల్ వేయడం జరిగిందన్నారు. వీటన్నిటిని గమనంలో ఉంచుకొని విద్యను వ్యాపారం కాకుండా విద్యాశాఖ అధికారులు,విద్యార్థులను, తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని శ్రీ చైతన్య పాఠశాల పర్మిషన్ ఫైల్ ను రిజెక్ట్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఈ పాఠశాల పర్మిషన్ ఫైల్ ముందుకు కొనసాగిస్తే ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనేక ఆందోళన చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల కార్యదర్శి రామవత్ రాజేష్, చరణ్,సుందర్,గణేష్,మనోహర్, ఆంజనేయులు,శ్రీకాంత్, యశ్వంత్, కార్తీక్, ఏసొబ్, రమేష్, రవి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**రాజంపేట మే 5 (నీలగిరి వార్త)**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వివిధ లోన్ యాప్‌ల ద్వారా చరవాణిలకు వచ్చే మెసేజ్‌ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని రాజంపేట ఎస్సై పుష్పరాజ్ సూచించారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో కళా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మొబైల్ ఫోన్ వాడకం, కుల–మత బేధాలు, కులాంతర వివాహాలు, షీ టీం తదితర అంశాలపై కళా ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కామారెడ్డి పోలీస్ కళాబృందం సభ్యులు ప్రభాకర్, శేషవా రావు, తిరుపతి, సాయిలు ఈ కార్యక్రమంలో పాల్గొని, వివిధ సామాజిక అంశాలపై ప్రదర్శ నలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై పుష్పరాజ్ మాట్లాడు తూ, సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తమ వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకోవడంతో పాటు, అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లను నమ్మవద్దని సూచించారు. అలాగే, రోడ్డు భద్రత, సామాజిక సామరస్యం వంటి అంశాలపై కూడాప్రజలుచైతన్యంతోఉండాలని కోరారు.

# పాకిస్తాన్ దేశస్థులను బహిష్కరించాలని ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేత

### భారతీయ జనతా పార్టీ వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో వినతి పత్రం





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో బిజెపి నాయకులు పహాల్గంలోని టెర్రరిస్టులు అమాయక హిందువులను కాల్చి చంపడంలో పాకిస్తాన్ హస్తం ఉందని భారత దేశంలో ఉన్న పాకిస్థానీయులందరినీ వెంటనే బహిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నేడు భారతీయ జనతా పార్టీ వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ ఆదేశించిన విధంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో ఇప్పటికే దేశద్రోహులను గుర్తించి వారిని దేశం విడిచిపోయేలా చర్యలు తీసుకున్నారు మన రాష్ట్రంలో కూడా వివిధ పట్టణాల లో గ్రామాలలో నివసిస్తున్న దేశద్రోహులను గుర్తించి వెంటనే వారిని మన దేశం నుంచి తరిమివేసేలా చర్యలు తీసుకోవాలి కోరారు ఈ కార్యక్రమంలో అన్నం నరసయ్య గుడిసె మనోజ్ వివేక్ రెడ్డి కట్కం శ్రీనివాస్ నేరెళ్ల సాయి తడక రాజు బుర్ర మనీష్ నామాల శేఖర్ రేగుల శ్రీకాంత్ మామిళ్ల లక్ష్మీరాజు సగ్గు రాహుల్ బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కారల్ మార్క్స్ 207వ జయంతి వేడుకలు

### సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి.రాములు





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని గుమ్మి.పుల్లయ్య భవన్లో సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు ఆధ్వర్యంలో కామ్రేడ్ కారల్ మార్క్స్ 207 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.కారల్ మార్క్స్ 1818 మే 5 న జర్మనీలో పుట్టి తన మరణం వరకు అనగా 1883 మార్చ్ 14,తన 64 వ ఏటి వరకు పుట్టింది పేదరికంలో ఐనా తాను నమ్మిన సిద్ధాంతం విలువల కోసం ప్రజాస్వామ్యం కోసం,కార్మిక హక్కుల కోసం ఆయన ఎన్నో రచనలు వ్యాసాలు ద క్యాపిటల్ పుస్తక రచన పొట్టుబడి దారి విధానాలకు నిరసనగా కార్మిక లోకాన్ని నవ చేతనం వైపు నడిపించిందని ప్రజాస్వామ్య దేశాలకు ఆయన సిద్ధాంతాలు ప్రామాణికం అని ఆయన రచనల మూలంగా పెట్టుబడిదారుల నిర్బంధాలకు తాళలేక దేశాలు ప్రయాణం చేయాల్సి వచ్చింది ఆయన రచనలు ఎంగేల్స్ కృషి వల్ల విస్తృత ప్రచారం జరిగాయని, రష్యాలో మొట్టమొదటి ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భావం జరగడానికి కార్ల్ మార్క్స్ సిద్ధాంతాలే ప్రామాణికం అని అన్నారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తామని పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ.వేణుకేవీ అనసూర్య,పండుగ పోచమల్లు కోకాపెల్లి శాంత పండుగ. చంద్రయ్య,విక్రమ్ శేఖర్ పరెపెల్లి లచ్చయ్య తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఫోన్ చేసిన ఓ కన్సల్టెన్సీ మహిళ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గల్ఫ్ లో మంచి ఆఫర్ ఉందంటూ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీను కు ఫోన్ చేసిన మహిళ . లక్ష్మీ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీపై సుమోటోగా కేసు నమోదు చేసిన జగిత్యాల పోలీసులు .రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆర్ శ్రీనివాస్ కు యువతి కాల్ చేసి దుబాయ్ మలేషియా సింగపూర్ వంటి దేశాల్లో మంచి ఆఫర్స్ ఉన్నాయంటూ పలువురికి ఫోన్ కాల్స్ చేసిన ఓ మహిళ...

ఎలాంటి లైసెన్స్ లేకుండానే విదేశీ బ్రోకరేజీ కన్సల్టెన్సీగా పనిచేస్తున్న లక్ష్మీ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ...అందులో భాగంగా ఉమ్మడి కరీంగనర్ జిల్లాలోని వేములవాడ ఎమ్మెల్యేకు ఫోన్ కాల్ చేసిన మహిళ.నువ్వెవ్వరికి ఫోన్ చేశావో తెలుసానంటూ ఎమ్మెల్యే ఫైర్ ఎమ్మెల్యేతో మహిళ వాగ్వాదం..మహిళ తీరుపై ఎస్పీకి ఫిర్యాదు చేసిన సదరు ఎమ్మెల్యే వెంటనే ఆఫీస్ సీజ్ చేసి లక్ష్మీ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీపై నిర్వాహకుడు నవీన్ పై




కేసు నమోదు చేసిన జగిత్యాల టౌన్ పోలీసులు..

# ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ భూ సేకరణ పనుల పై రివ్యూ నిర్వహించిన కలెక్టర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ భూ సేకరణ పనుల పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన సర్వే చేసి తొరగ అందించాలని విధుల్లో అలసత్వం వహించిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు 315 ఇండ్ల నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీం ల ఇంజనీరింగ్ అధికారుల ద్వారా ఇప్పటి వరకు 257 ఇండ్లకు సంబంధించిన సర్వే పూర్తి చేసినట్లు మిగిలినవి వీలైనంత త్వరగా అందిస్తామని అధికారులు తెలిపారు. భూ సేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు మనకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని వారంలో మొత్తం భూ సేకరణ సర్వే పొరపాట్లు జరగకుండా పూర్తి చేసి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే అవార్డులు అందచేస్తామని అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధ భాయి ఈఈ ఆర్ అండ్ బి రమణయ్య వేములవాడ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ రాజన్న సేవలో సింగర్ మానుకోట ప్రసాద్






**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం సింగర్ మానుకోట ప్రసాద్ దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం తర్వాత నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.సింగర్ మానుకోట ప్రసాద్ మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలంగాణలో ఏ ప్రాంతంలో ఏ ఇంట్లో పనులు మొదలు పెట్టాలన్న వేములవాడ రాజన్నను దర్శించుకొని మొదలు పెట్టడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. చాలా సార్లు స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని అన్నారు. త్వరలోనే వేములవాడ రాజన్న గుడిపై,రాజన్నపై కొత్త సాంగ్‌తో మీ ముందుకు వస్తున్నానని పేర్కొన్నారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ టెం ఫుల్ చానెల్ ఎస్ఆర్ఆర్ఎస్డి యూట్యూబ్ చానెల్ ను లైక్ షేర్ సబ్స్క్రైబ్ చేయడం ద్వారా ఆలయంలో జరిగే పూజలు వార్తల వివరాలను సమాచారం మీరు త్వరగా చూడవచ్చని అన్నారు.

# నూతన తహసిల్దార్‌గా మధుసూదన్ రెడ్డి



**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నూతన తహసిల్దార్‌గా ఎం. మధుసూదన్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. కేతేపల్లి మండలం నుండి బదిలీపై వచ్చిన తహసిల్దార్ ఎం. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ సేవలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు సత్వర పరిష్కారం దిశగా పనిచేస్తామని తెలిపారు. రెవిన్యూ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దేవరకొండ లో పనిచేసిన తహసిల్దార్ సంతోష్ కిరణ్ మిర్యాలగూడకు బదిలీపై వెళ్లారు.

# విశ్వనాథ స్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు

### వైశాఖ మాసం రెండోవ సోమవారం



**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పవిత్రమైన వైశాఖ మాసంలో స్థానిక విశ్వనాథ స్వామి ఆల యం నందు ఉదయం 6 గంటల నుండి స్వామి వారికి , అభిషేకము అష్టోత్తర హారతి పూజలు మధ్యాహ్నం గంటల వరకు నిర్వహించబడునని, కార్యనిర్వా హక అధికారి యం పి లక్ష్మణరావు, ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు భక్తులు శంభో శంకర మహాదేవా అంటూ అభిషేకం పూజలో పాల్గొన్నారు. ఆలయానికి ప్రతి రోజు భక్తులు అధికసంఖ్యలో వచ్చి పూజలలో పాల్గొన్నారని ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ అన్నారు. అతిపురాత నమైన, మహిమాన్వితమైన శివాలయ దర్శనంతో భక్త కోటికి సర్వం శుభం లాభం కలుగుతుందని, మహా ఆశీస్సులు లభిస్తాయని అన్నారు. అభిషేకాల అనంతరం స్వామి వారికి పూలమాలలతో అలంకరణ చేశారు. ఈ పూజలో ఆలయ సహాయ అర్చకులు సాగర శర్మ పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు సన్మానం

### అత్యుత్తమమైన ఫలితాలు సాధించిన విద్యార్థులు అభినందించి శాలువాతో సన్మానించిన సీఈవో శ్రీనివాస్ రెడ్డి

### కృష్ణవేణి టాలెంట్ స్కూల్ భవిష్యత్తుకు పునాదులు

### ఉజ్వల భవిష్యత్తుకు కృష్ణవేణి టాలెంట్ స్కూల్

### మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### సీఈఓ శ్రీనివాస్ రెడ్డి



**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమానికి సీఈఓ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో ఎన్. వరుణ్ ( 565), ఈ. కీర్తి శ్రీ (564), తహిమా ముబాసిరా (562), జి. స్ఫూర్తి ( 562), యుతికా రెడ్డి (555) మార్కులను సాధించారు . ఈ సందర్భంగా విద్యార్థులను సీఈఓ శ్రీనివాసరెడ్డి ఘనంగా శాలువాలతో సన్మానించి మాట్లాడారు. పదవ తరగతి అనంతరం భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకునేటువంటి తరుణమని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ రఘువీరాచారి, రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్,ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.



# ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో బిసి ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి , నీలగిరి వార్త ప్రతినిధి**

గచ్చిబౌలి డివిజన్ నియర్ గుల్ మోర్ పార్క్ కాలనీ డొమినోస్ బిల్డింగ్ 3 అంతస్తు ఐ కాన్స్ జిమ్ ప్రొప్రైటర్ కె సాయికిరణ్ యాదవ్ ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గుల్ మోర్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసిం, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలి ప్రతి ఒక్కరు ప్రతిరోజు వ్యాయామం చేయాలి అని అన్నారు కార్యక్రమంలో బంజారా మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హనుమంతు నాయక్, నేతాజీ నగర్ కాలనీ కే నరసింహ యాదవ్, కే విట్టల్ యాదవ్, కే యాదయ్య యాదవ్, కే రాము యాదవ్, ఉపాధ్యక్షుడు రాయుడు, బెస్త అంజయ్య, ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రొప్రైటర్ సాయికిరణ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు మునుముందు ఇంకా వ్యాపార రంగంలో ముందుకు రావాలని అభివృద్ధి సాధించాలని ఆశీర్వదించారు ఐ కాన్స్ జిమ్ ప్రొప్రైటర్ కే సాయి కిరణ్ యాదవ్ సంప్రదించవలసిన సెల్ ఫోన్ నెంబర్ 8096922264,8686480906,9573416183.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

**- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూరు / మే 5 :**

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు మున్సిపల్ పరిధిలో చిలుక వాగు, గొల్ల చెరువు ప్రక్షాళనలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబంధిత ఇరిగేషన్, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజలు ,కాంట్రాక్టర్లతో అధికారులు సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అధికారులు స్థానిక నాయకులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన చరిత్రాత్మక నిర్ణయం

**డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్**



**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

జనాభా లెక్కలతో కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కులగణన నిర్వహించాలన్న ప్రతిపక్షాల డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం తలొగ్గిందని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతించారని డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు ఏది ఏమైనా కులగణన ప్రకటన చరిత్రాత్మక రాజకీయ ప్రకటనని భావించవచ్చు. భారతదేశంలో కులగణన జరగాలని డాక్టర్. అంబేద్కర్, రామ్ మనోహర్ లోహియా ఎంతో పోరాడారు. కులగణన లేకపోవడం మూలంగా విద్య ,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో న్యాయం జరగలేదు. ఓబీసీల జీవన వ్యవస్థ ఆర్థిక సరళీకరణ ప్రపంచీకరణ విధ్వంసం అవుతు వారు జీవించే హక్కులు వ్యగ్యమవుతున్న తరుణంలో ఈ ప్రకటన రావడం ముదావహం. ఆర్ఎస్ఎస్ ,విశ్వహిందూ పరిషత్ కులగణన ప్రస్తావన వచ్చినప్పుడల్లా వ్యతిరేకించాయి .ఇప్పుడు మనస్ఫూర్తిగా అంగీకరిస్తారా లేదా అనేది చూడాలి . బీహార్, బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో జరగబోయే ఎన్నికల కోసం ఈ ప్రకటన చేశారా!అని సాక్షాత్ పార్లమెంట్లో బిజెపి ఎంపీలు కులగణన వ్యతిరేకిస్తు మాట్లాడారు.

# సూర్య కుమారి 80వ జన్మదిన ఘనంగా వేడుకలు




**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని ప్రముఖ గాయని గాయకులు తమ స్వరాలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు చీఫ్ సూపర్డెంట్ సిటీ సివిల్ కోర్ట్ పీవీపీ అంజలి కుమారి విశిష్టతిథిగా పాల్గొన్నారు మరొక అతిథిగా బహుకళ ప్రజ్ఞాశాలి స్వర శ్రీ డాక్టర్ పెట్లు కొండలరావు స్వర శిరోమణి నాగమణి మూడు ఇంటర్నేషనల్ అవార్డ్స్ గెలుచుకున్నటువంటి కళాకారుడు గాయకుడు వెంకీ విల్సన్ గోవింద్ పద్మ హైకోర్టు అడ్వకేట్ అపర్ణ ప్రముఖ సింగర్లు పాల్గొన్నారు కొండలరావు మాట్లాడుతూ పిల్లల జన్మదిన వేడుకలు తల్లిదండ్రులు జరపడం అందరికి తెలిసిందే కానీ తల్లిదండ్రుల జన్మదిన వేడుకలు పిల్లలు జరపడం అరుదుగా కనిపిస్తుందని తమ తల్లి జన్మదిన వేడుకను తమ ఈవెంట్లో జరుపుకోవాలని నిజంగా ఆమె అదృష్టమని కొనియాడారు అధ్యక్షురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి అతిథులందరికి వచ్చినటువంటి గాయని గాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తూ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ , శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తూ లింగంపల్లి-బిహెచ్ ఈ ఎల్ వద్ద 172. 5 కోట్ల రూపాయలతో 1.65 కిలోమీటర్ల ఫ్లై ఓవర్‌ను ముఖ్య అతిథులుగా కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరి , కేంద్ర గనుల శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి , రాష్ట్ర మంత్రులు ఆరోగ్య వైద్య కాబినెట్ మంత్రి దామోదర రాజ నరసింహ , చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి , ఆర్ %ు% బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , దేవాదాయ %ు% అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ , మెదక్ ఎంపీ రఘునందన్ రావు,ఎంఎల్సీ అంజి రెడ్డి , శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ , పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి, ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ తదితర డివిజన్ల కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఫ్లై ఓవర్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు రవీందర్ రావు, కొండల్ రెడ్డి, యాదా గౌడ్, కే రాంచందర్, రవి యాదవ్, గోపాల్ యాదవ్, రాజ్ కుమార్, మహేష్, మల్లేష్, పవన్, నటరాజ్, తదితర డివిజన్ల నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అర్హులైన లబ్ధిదారులకే మంజూరు చేయాలి

**బహుజన్ సమాజ్ పార్టీ కోదాడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కత్తి నాగబాబు**

**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు)నీలగిరివార్త:మే 5**



మునగాల: మునగాల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో కత్తి నాగబాబు మాట్లాడుతూ ప్రభుత్వ మంజూరు చేసిన మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన నిరుపేదలకు మాత్రమే కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలో భూమిలేని,ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి మొదటి ప్రాధాన్యత వారికే ఇవ్వాలని, కులాల వారిగా, గ్రూపుల వారిగా గ్రామాలలో స్థానిక అధికార పార్టీ నాయకులు వ్యవహరించకుండా ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారులు ఎంపిక చేయాలని వారు సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఈ పథకం ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే మొదటి ప్రాధాన్యత అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇవ్వాలని,లబ్ధిదారుల ఎంపిక గ్రామసభ ద్వారా పంచాయతీ కార్యదర్శి ఎంపిక చేయాలని వారు కోరారు.అర్హులైన పేదలకు కాకుండా మిగతా వారిని మొదటి ఎంపికలో గుర్తిస్తే అర్హులైన పేదలతో కలిసి ఆయా గ్రామాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు సన్మానం



**అత్యుత్తమమైన ఫలితాలు సాధించిన విద్యార్థులు**

**అభినందించి శాలువాతో సన్మానించిన సీఈవో శ్రీనివాస్ రెడ్డి**

**కృష్ణవేణి టాలెంట్ స్కూల్ భవిష్యత్తుకు పునాదులు**

**ఉజ్వల భవిష్యత్తుకు కృష్ణవేణి టాలెంట్ స్కూల్**

**మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**

**సీఈఓ శ్రీనివాస్ రెడ్డి**



**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమానికి సీఈఓ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో ఎన్. వరుణ్ ( 565), ఈ. కీర్తి శ్రీ (564), తహియా ముబాసిరా (562), జి. స్ఫూర్తి ( 562), యుతికా రెడ్డి (555) , డి సాహితి (556) , ఆర్ గోవిందు (555), ఆది శ్వేత పాటిల్ ( 555) మార్కులను సాధించారు . ఈ సందర్భంగా విద్యార్థులను సీఈఓ శ్రీనివాసరెడ్డి ఘనంగా శాలువాలతో సన్మానించి మాట్లాడారు. పదవ తరగతి అనంతరం భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకునేటువంటి తరుణమని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ రఘువీరాచారి, రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్,ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# చిన్నారులకు హాస్టల్ వసతి సౌకర్యం

**దేవరకొండ నీలగిరి వార్త**




చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో భర్తను కోల్పోయి నలుగురు పిల్లలతో ప్రేమలత ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పత్రికా కథనం ద్వారా తెలుసుకున్న జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి మరియు జిల్లా బాలల పరిరక్షణ అధికారి గణేష్ ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది అంజలి, మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ విజయలక్ష్మి మరియు అంగన్వాడీ టీచర్ సత్యవతి ప్రేమలత ఇంటికి వెళ్లి విచారణ చేపట్టిన విషయం విధితమే. ప్రేమలతను సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని బాలల సంక్షేమ సమితి ఎదుట హాజరుకావాలని అధికారులు సూచించారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆమె అంజలి నల్లగొండలోని బాల రక్ష భవన్ లోని జిల్లా బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచడం జరిగింది.వివరాలు తెలుసుకున్న కమిటీ సభ్యులు ఆమె ఇద్దరు పిల్లలు సంతోష్ శ్రావ్యలకు నల్లగొండలోని ప్రభుత్వ వసతి గృహాల్లో ఆశ్రయం కల్పించడం జరిగింది. ఈ మేరకు ప్రేమలత మాట్లాడుతూ తనకు సహాయ సహకారాలు అందించినటువంటి అధికారులకు, మీడియా వారికి కృతజ్ఞతలు తెలిపింది.

# నేరేడు గొమ్ము మోడల్ స్కూల్లో ఇంటర్ అడ్మిషన్స్

**విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న ప్రిన్సిపాల్ శిరీష**

**నేరేడు గొమ్ము నీలగిరి వార్త**



నేరేడు గొమ్ము మండలం కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపల్ కొర్ర శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2025-2026 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఇంటర్మీడియట్ లో ఇంగ్లీష్ మీడియంలో ఎంపీసీ బైపిసి ఎంఈసి సిఈసిల గ్రూపులలో 40 సీట్లు ప్రతి గ్రూపుకి సీట్లు కలవని బాలికలకు ఉచిత హాస్టల్ వసతి కూడా ఉంటుందని ఆమె తెలిపారు. ఆశావాహులైన విద్యార్థులు ఈనెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని వాటికి సంబంధించిన పూర్తి వివరాలు వెబ్సైట్లో అందుబాటు లో ఉన్నాయని ప్రిన్సిపాల్ శిరీష తెలిపారు. అదేవిధంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి యొక్క ఎంపిక లిస్టును ఈనెల 26వ తేదీన పాఠశాలలోని నోటీస్ బోర్డు నందు ప్రదర్శిస్తామని అదేవిధంగా 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఆమె తెలిపారు. జూన్ రెండవ తేదీన తరగతులు ప్రారంభమవుతాయ ని పరిసర ప్రాం తాలు విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థుల కోసం ఇంతటి చక్కటి అవకాశాన్ని కల్పిస్తున్నందున విద్యార్థులు అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కొర్ర శిరీష విద్యార్థులను కోరారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**





**తాండూరు / మే 5 :**

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.తాండూరు మండలం, పట్టణానికి చెందిన 143 మంది లబ్ధిదారులకు రూ.1,43,16,588/- విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం

**టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**



**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం అని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధి దారులకు 4 లక్షల 47 వేల 500 రూపాయల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం లో సిఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా పేదల ఆరోగ్యానికి అత్యదిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో వైద్యం, విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే 1000 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ఇచ్చిందని కానీ పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు చికిత్స కోసం తమను సంప్రదిస్తే ఈ పథకం ద్వారా సహాయం చేస్తామని అన్నారు. సిఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా నిధుల విడుదలకు సహకరించిన జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా ఇంఛార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్గొండ ఎంపి రఘువీర రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న , తండు శ్రీనివాస్ గౌడ్, వల్దాస్ దేవేందర్, యాటా వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

# విధి నిర్వహణలో నిజాయితీగా రోడ్డు ప్రమాదాలనివారణ"

**-డ్రగ్స్ రహిత మండలంగా కృషి చేస్తున్న ఎస్సై బి ప్రవీణ్ కుమార్, ను సన్మానించిన కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గుండెపంగు రమేష్**




**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 5**

మునగాల:మునగాలమండల కేంద్రంలో విధి నిర్వహణలో నిజాయితీగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు అదే విధంగా డ్రగ్స్ రహితమండలంగా ఉండటం కోసం యువత చెడుమార్గాలు పట్టకుండా వారికి సూచనలుసలహాలు ఇస్తూయువతను మేల్కొల్పే విధంగా పనిచేస్తున్న, మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్, నీ మర్యాదపూర్వకంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీనాయకులు కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మానించినారు, రాజకీయాల కతీతంగా చట్టప్రకారం విధులునిర్వహించాలని ఎస్సై నీ కలిసిన వారిలో సూచనలు చేసి అభినందనలతెలిపారు,

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపంగు రమేష్, పాస్టర్ ఇస్మాయిల్,మంద ఏసుపాదం,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
మంగళవారం
6-5-2025
03



## ఆ కుటుంబానికి, వారి పిల్లలకు దిక్కెవరు? భాధ్యత ఎవరిదీ ?




నీలగిరి వార్త 05 మే ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున

పేరుకే మార్కాపురం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ సర్వజన జిల్లా ఆసుపత్రి. ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన జిల్లా కేంద్రం లోని రిమ్స్ ఆసుపత్రికి పంపిస్తున్నారు. ప్రతిరోజు సుమారు 500 కు పైగా రోగులు మార్కాపురం డివిజన్ లోని అన్ని మండలాల నుంచి వైద్యం కోసం సామాన్యులు వస్తున్నారు.కార్పొరేట్ ఆసుపత్రులలో చూయించుకునే ఆర్థిక స్థోమత లేని నిరుపేద లు గత్యంతరం లేక జిల్లా ఆసుపత్రి కి వస్తుంటే ఇక్కడ మాత్రం నిర్ధారణ పరీక్షలకు సంబంధించి సరైన ఎక్విప్ మెంట్ లేని కారణంగా వచ్చిన ప్రతి పేషెంట్ ను ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి కి పంపిస్తూ సామాన్య కుటుంబాల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారని పలువురు ఆసుపత్రి ఆవరణలో చెవులు కొరుక్కోవడం, రోదించటం పరిపాటి అయింది.

ఈరోజు ఒక మహిళ ఫినైయిల్ తాగగా ఆందోళన చెందిన కుటింబికులు మార్కాపురం ప్రభుత్వ సర్వే జన ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రాధమిక వైద్యం అందించిన తరువాత కండిషన్ గురించి డాక్టర్ ను అడిగితె ఒంగోలు రిమ్స్ కు తీసుకెళ్ళమని తెలిపారు. ఎందుకు, పరిస్థితి ఏమిటి? అని కుటింబికులు ఆవేదనతో అడుగగా ఆమెకు ఎండో స్కోపి చేయాలి అని ఇక్కడ ఆ పరీక్ష చేయటానికి ఎక్విప్ మెంట్ లేదన్నారు. మరి మార్కాపురం నుంచి ఒంగోలు కు వెళ్లే లోగ జరగరానిది ఏదైనాజరిగితే ఆ కుటుంబానికి, వారి పిల్లలకు దికకెవరు .అని వారు ప్రశ్నించారు. పేరుకేనా జిల్లా ఆసుపత్రి? ప్రైవేట్ ఆసుపత్రిలో ఉన్న ఎక్విప్ మెంట్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎందుకు లేదు? పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి ఇదేనా? ఇంతమంది డాక్టర్లు, ఇంతమంది సిబ్బంది, లక్షల్లో జీతాలు, పెద్దపెద్ద భవనాలు, దేని కోసం? ఎవరికోసం? పేదవాని ప్రాణం అంటే ఇంత చులకనా? పెద్ద పెద్ద నాయకులు, ఉన్నత అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నట్టు? నిరుపేదలకు మన మార్కాపురం లో వైద్యం లేదా? ఏమిటి ఈ దుస్థితి.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

జఫర్ గడ్ మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి కౌసల్య మరణించడంతో ఆమె భౌతిక కయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి పార్థివాదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్గ సామాజిక జమిలి పోరాటాలే సమస్యలకు పరిష్కారం

**ఓంకార్ అనుసరించిన ఆదర్శ రాజకీయాలే నేటి తక్షణ అవసరం.**

**శత జయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎంసిపిఐ(యు) నేతలు.**




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

దేశంలో పెరిగిపోతున్న అసమానతలకు వర్గ సామాజిక ఐక్య పోరాటాలే పరిష్కారం చూపుతాయని ఈ క్రమంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ఆచరించిన ఆదర్శ రాజకీయాలే నేటి తక్షణ అవసరమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోనె కుమారస్వామి హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. ఈరోజు వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్లో ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ ప్రచార వాల్ పోస్టర్లను పార్టీ రాష్ట్ర జిల్లా నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక అంతరాలు పెరిగిపోయి నూటికి 70 శాతం మంది ఎంత శ్రమపడిన కనీస అవసరాలు తీరలేని స్థితికి నెట్టి వేయబడుతున్నారని పాలకుల దోపిడీ విధానాలు కార్పొరే ట్ పెట్టుబడుదారి శక్తుల దోచుకునే పద్ధతులు రోజురోజుకీ విస్తృతం అవుతున్నాయని మరోవైపు కులం మతం ప్రాంతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి వైశాల్యాలను సృష్టిస్తున్నారని మభ్యపెట్టే హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని అందరికీ సమానంగా దక్కాల్సిన సంపద కొద్దిమందికే చెందుతున్నదని ఇలాంటి పరిస్థితులలో ఆదర్శవంతమైన రాజకీయాలు శ్రమజీవుల కోసం పాటుపడే నేతలు మార్క్సిజం లెనినిజం పునాదుల మీద మరింత శక్తిని కూడగట్టుకుని పనిచేయాలని అందుకు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ఆశయాలను ఆచరణను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అందులో భాగంగా కామ్రేడ్ ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవం సందర్భంగా మే 12న మచ్చాపూర్ స్తూపం వద్ద ప్రారంభ సభ నిర్వహిస్తున్నట్లు ఈ సభకు కమ్యూనిస్టు వామపక్ష సామాజిక రాష్ట్ర నేతలు కవులు కళాకారులు హాజరవుతారని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి కేంద్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు నర్ర ప్రతాప్ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంబ బాబూరావు నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా నాయకులు ఐతం నాగేష్ ఎగ్గని మల్లికార్జున్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చిన చట్టం భూ భారతి చట్టం

**ఎమ్మెల్యే నాగరాజు .**

**భూభారతి చట్టంలోని అప్పీలు ద్వారా భూ సమస్యల పరిష్కారం**

**బండవుతాపురం, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారితో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనలో భాగంగా రైతుల కోసం గ్రామాలకు తరలివచ్చిన అధికారులు.**

వర్ధన్నపేట నీలగిరి వార్త.

భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా వరంగల్ జిల్లాలోని వర్షన్నపేట మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి, సోమవారం మండలంలోని బండవుతాపురం, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి,రైతులు సమర్పించిన దరఖాస్తు లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంత య్యాయని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు..గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని




రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకు వచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చే దని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలి పారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవ కాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీ లించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అం దజేయనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. అలాగే మీకు ఏ సమస్య నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్య లేని మండలం గా వర్ధన్నపేటను తీర్చిదిద్దాలని అధికారులకు పిలుపునిచ్చారు. వర్షన్నపేట మండలంలోని 12 రెవిన్యూ గ్రామాల్లో ఈ నెల 5 నుంచి 14వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు రెండు బృందాల ద్వారా సదస్సుల్లో రైతులు, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులు అనంతరం ఒక నెల సమయం లోపల భూ సమస్యలన్నీ భూభారత చట్టంతో పరిష్కరిస్తామ న్నారు. భూ సమస్యల కోసం ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు, సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యను పరి ష్కరిస్తారన్నారు. ఏలాంటి భూ సమస్యలైనా సత్వరమే పరిష్క రించాలన్నారు. రైతులు భూభారతి చట్టంలోని నియమాలన్నిటి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు తీసుకోవడానికి రెవెన్యూ సదస్సులలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను వర్ధన్నపేట మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ విజయసాగర్, మార్కెట్ చైర్మన్ వెంకటయ్య ప్రజా ప్రతినిధులు, రెవిన్యూ అధికారులు, రైతులు తదితరలు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ సంస్థాగత సన్నాహక సమావేశం

తొర్రూర్ నీలగిరి వార్త.

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.

పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అత్యధిక అప్పులు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో స్థానిక శాసనసభ్యులు యశస్విని రెడ్డి ఆద్వర్యంలో నిర్వహిం చిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ..... కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎలాంటి పదవులైన ముందుగా పార్టీ కోసం పనిచేసిన వారికే దక్కుతాయని అన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అత్యధిక అప్పులు చేశారన్నారు. అయిన ప్పటికీ ఆ అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే అభి వృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని ఎంపీ తెలియ జేసారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసిన అప్పుల కుప్పకి రాష్ట్రనికి ఇప్పుడు ఎక్కడా అప్పు పుట్టడం లేదన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీకి ఉన్న బలం అవినీతి సొమ్ము ఒక్కటే అని ఆ బలంతోనే సోషల్ మీడి యా ద్వారా కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నా రని విమర్శించారు. బీఆర్ఎస్ బీజేపీ అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీ ఆర్ ఎస్ పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. వరంగల్ జిల్లాలో దాదాపు 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఎన్నో సమస్యలను రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఇప్పుడు పరిష్కరించుకుంటున్నామని




ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. మామునూరు ఎయిర్ పోర్టు, కోచ్ ఫ్యాక్టరీ, టెక్స్ టైల్ పార్క్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే సాధ్యమైందని ఎంపీ స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, రైతులకు 2 లక్షల దాకా రుణమాఫీ వంటి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని మరింత పట్టిష్టం చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త ఒక్కొ సైనికుడిలా పని చేయాలని అన్నారు. పాలకుర్తి శాసన సభ్యురాలు నాకు అత్యంత ఆత్మీయురాలని ఎంపీ అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. వారికి మరింత బలం చేకూర్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, భరత్ చంద్రారెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, జనగామ జిల్లా అబ్జర్వర్లు అద్దంకి దయాకర్ రావు, బక్కిని లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లా అబ్జర్వర్లు నాగేశ్వరరావు, రవళి రెడ్డి, వరంగల్ జిల్లా అబ్జర్వర్లు అమిర్ అలీ ఖాన్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నిజాన్ని నిర్భయంగా ప్రచురించండి: ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:

జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా తమ పత్రికల్లో ప్రచురించాలని ఎమ్మెల్యే కోరం కనుకయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని ఇల్లందు ప్రజా ప్రశ్నించే గొంతుక నూతన ప్రెస్ క్లబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలి స్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేయాల న్నారు. నిజాన్ని నిర్భయంగా వెలికి తీసే జర్నలిస్టులకు ప్రభు త్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి మంచి వేదిక ఏర్పాటుచేసుకోవడం శుభ సూచికమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజ ల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీ, రైతులకు రుణమాఫీ రైతు భరోసా, సన్న బియ్యం మొదలైన పథకాలు ప్రజల్లోకి ప్రసార మాధ్యమాలైన పత్రికల్లో ప్రచురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అనంతరం ప్రెస్




కార్యవర్గం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ యాదవ్, గౌరవ అధ్యక్షుడు పసుమర్తి లక్ష్మణరావు, ప్రధాన కార్య దర్శి శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు కదారి నటరాజ్, కోశాధికారి కాపు సురేష్ బాబు, ప్రచార కార్యదర్శి సలీం, కార్యదర్శులు జహారా భీ, రాజశేఖర్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




## నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:

ఇల్లందు ఆర్టీసీ డిపోలో రెండు నూతన బస్ సర్వీసులను సోమవారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారం భించారు. అనంతరం ఆర్టీసీ బస్ లో కొంత దూరం ప్రయాణించారు. ఒక బస్ ఇల్లందు నుండి కొత్తగూడెం పాల్వంచ మీదుగా మణుగూరు కు, మరో బస్ ఇల్లందు నుండి కొత్తగూడెం సత్తుపల్లి వరకు నడపనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అదేవిధంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిపో

# ప్రజావాణి వినతులను పరిష్కరించాలి: కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ నీలగిరి వార్త.
హనుమకొండ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 143 వినతులను అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దారి మూసివేతపై కలెక్టర్‌కు వినతి - త్వరలో కొత్త గ్రంథాలయం నిర్మాణం

**ముదిగొండ మండల అభివృద్ధి పై ట్రెండ్ సెట్ చేస్తున్న యూత్ లీడర్ ఉపేందర్ గౌడ్**





ముదిగొండ, నీలగిరి వార్త మే 5.
ముదిగొండ మండల కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు ముదిగొండ మండల యూత్ లీడర్, మానవ హక్కుల సంఘం మండల అధ్యక్షుడు మల్లారపు ఉపేందర్ పశువుల ఆసుపత్రి నుండి మహిళా డైరీ శీతలీకరణ కేంద్రం మీదుగా హై స్కూల్ వైపు వెళ్లే రోడ్డును మూసివేయడం వల్ల సువర్ణపురం ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలు, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పాత ఊరుకు చెందిన వారు బోరింగ్ వాటర్ తీసుకొచ్చే దారిలో ఈ అడ్డంకి తలెత్తింది. దారి మూసివేత కారణంగా వైన్ షాప్ ముందు మార్గాన్ని వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది మహిళలకు, విద్యార్థులకు నిత్యం ప్రతి రోజు జీవితంలో ఇబ్బందులకు దారి తీస్తోంది ఈ సమస్యను మల్లారపు ఉపేందర్ మే 3న డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వారి సూచనల మేరకు మే 5న ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో సమస్యను వ్యక్తిగతంగా వివరించారు. అదే సమయంలో ముదిగొండ గ్రామంలోని పాత గ్రంథాలయం శిథిలావస్థలో ఉందని, కొత్తగా గ్రంథాలయం నిర్మించాల్సిన అవసరం ఉందని వివరించారు వినతిపత్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, మూసివేసిన దారిని తిరిగి తెరవడం విషయంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గ్రామంలో నూతన గ్రంథాలయం నిర్మాణానికి సంబంధించి త్వరలో అధికారిక ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మల్లారపు ఉపేందర్ ముదిగొండ ప్రజల తరఫున స్పందించిన జిల్లా యంత్రాంగానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# నిషేధిత గంజాయి పట్టివేత



ఇల్లందు నీలగిరి వార్తా ప్రతినిధి:
ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా 111.754 కేజీల గంజాయిని పట్టుకున్నట్టు ఇల్లందు డిఎస్పి చంద్రబాను తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొజ్జయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటోలో 111.754 కేజీల గంజాయిని ఒరిస్సా నుంచి జహీరాబాద్ కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ రూ.55,87,700 ఉంటుందన్నారు. జహీరాబాద్ కు చెందిన రాజ్ కుమార్ రాథోడ్ ఆదేశాల మేరకు ఒరిస్సా నుంచి జహీరాబాద్ గంజాయిని తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ కేసులో కేసముద్రం కు చెందిన సపావత్ వెంకన్న, కామారెడ్డి జిల్లాకు చెందిన పిట్లం మండలం కోరంపల్లి తండావాసి మూడు శ్రీనివాసులను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద ఆటో, మూడు సెల్ ఫోన్లు ద్విచక్ర వాహనం జియో నెట్ రూటర్ సీజ్ చేసినట్లు తెలిపారు. ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. నిషేధిత గంజాయిని రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. గంజాయి నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ సమావేశంలో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి!**
**ఆపరేషన్ కగార్ రాజ్యాంగ విరుద్ధం!**
**కర్రెగుట్టల నుండి బలగాలను వెనక్కి రప్పించాలి!**
**ఆదివాసీల ప్రాణాల హణనాన్ని కాపాడాలి!**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదు!**
**ప్రజా సంఘాల నాయకులు మాదాసి సురేష్,తెలంగాణ కొమురయ్య!**




హనుమకొండ నీలగిరి వార్త.
మావోయిస్టులపై అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్యలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బీసీ రాజ్యాధికార సమితి నాయకుడు మిరియాల కుమార్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా ప్రజాస్వామ్య వ్యతిరేకంగా అమాయకపు గిరిజనులను చంపుతున్నారని ఆరోపించారు. మావోయిస్టులతో చర్చలు జరిపేది లేదని మాట్లాడుతున్న బండి సంజయ్ వ్యాఖ్యలు హాస్యస్పదంగా ఉన్నాయని ప్రజాస్వామ్యంలో చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. మావోయిస్టులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారని కర్రెగుట్టల నుండి పోలీసు బలగాలను వెనక్కి రప్పించి శాంతి చర్చలు జరపాలని ఆదివాసీ ప్రాణాల హననాన్ని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు మిర్యాల కుమార్, పులిచేరు పైడి,అమ్ముల అశోక్ యాదవ్,చెన్నబోయిన పవన్ యాదవ్,గడ్డం స్వామి, గుండెబోయిన మొగిలి,వెల్దండి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా



**ఎంపీ ఈవో మరియు తాసిల్దారులకు వినతి పత్రం అందజేత**

ముదిగొండ నీలగిరి వార్త మే 5.
అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గత ఇందిరమ్మ కమిటీల ఇచ్చిన పేర్లను వెంటనే రద్దు చేయాలని అధికారులు తిరిగి రీ వెరిఫికేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు రీ వెరిఫికేషన్ చేయకుండా అనర్హులకు ఇస్తే ఎంతటికైనా సిద్ధపడతామని వారు హెచ్చరించారు వివిధ గ్రామాల నుండి ఇచ్చిన అర్హుల జాబితాను ఎంపీ ఈవో వాల్మీకి మరియు తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ కు తెలియజేసి ఆరుగుల జాబి తాను మరొకసారి అర్హుల జాబితాను మరొకసారి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు పార్టీ మండల అధ్యక్షులు వాచపల్లి లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ పోట్ల వెంకటప్రసాద్ బంక మల్లయ్య నాయకత్వం వహించగా వీరి వెంట లబ్ధిదారులతో పాటు వివిధ గ్రామాలనుండి నాయకులు పి శివరాజు సిహెచ్ భిక్షం బత్తుల వెంకట్రావు పంది శ్రీను ఏలూరి రమేష్ షేక్ కాజా కొమ్మూరి రమేష్ పి కోటేష్ యాదవ్ మల్లెపల్లి శంకర్ పోటు ప్రసాద్ పోట్ల రవి టి గురుమూర్తి నాగార్జున సంజీవరెడ్డి పడిశాల భద్రయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పెద్ద సంఖ్యలో పాల్గొన ఈ కార్యక్రమం లో మహిళలు తమ ఆవేదనను అధికారులకు విన్నవించుకున్నారు.

# యుద్ధప్రాతిపదికన వాహన మరమత్తులు చేపట్టండి

**నగర మేయర్ గుండు సుధారాణి.**
**బాలసముద్రంలోని వెహికల్ షెడ్ ను తనిఖీ చేసిన మేయర్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
యుద్ధప్రాతిపదికన చెత్త తరలింపు వాహనలకు మరమత్తులు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. హన్మకొండలోని బాల సముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను మేయర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ హన్మకొండ పరిధి లో 32 వరంగల్ పరిధి కి.చెందిన 30 చెత్త తరలింపు వాహనాలకు మర మత్తులు చేపట్టాల్సి ఉన్నందున అందుకు అనుగుణం గా వెంటనే మరమత్తులు పూర్తి చేసి చెత్త తరలింపులో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి




ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈ మాధవి లత డి ఈ శివానంద్ ఏ ఈ లు సంతోష్ ఫణి తదితరులు పాల్గొన్నారు.

# జికె నామ్ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ లీగల్ సహకరం అందించబడును

**చైర్మన్ డాక్టర్ సుప్రియా రత్న కుమార్ గౌడిపేరు**

నర్సంపేట నీలగిరి వార్త.
సోమవారం నర్సంపేట లో ఏర్పాటు చేసిన సమావేశం లో జికె నామ్ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్
ప్రాజెక్ట్ చైర్మన్ సుప్రియా రత్న కుమార్ గౌడి పేరు మాట్లడుతూ నిరాదరణకు గురైన ప్రజలకు మెడికల్ మరియు లీగల్ సర్వీస్ అందించడం కోసం ఈ ట్రస్ట్ ఎర్పాటు చేశామని దీనిని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ప్రాజెక్ట్ సమాజంలో సామాజిక వ్యతిరేక కార్యకలాపాలను నిర్మూలించడానికి వైద్య సేవల ద్వారా ప్రజలకు మద్దతు ఇవ్వడానికి సహాయపడుతుంది.
ప్రాజెక్ట్ ప్రాన్ పబ్లిక్ రీడ్రెస్సల్ అసోసియేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఉచిత వైద్య సేవలు మరియు చట్టపరమైన అవగాహన శిబిరాలు వర్కనెట్‌వర్క్ చక్రవర్తి హాస్పిటల్ హన్మకోండ సహకారంతో జికె నామ్ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుప్రియా రత్న కుమార్ గౌడిపేరు, లండన్, %వీ=జ ఖూూ% లోని న్యూజెర్సీ నుండి గౌరవ డాక్టరేట్ అందుకుంది, %చీ+ూ% 13 రాష్ట్రాల్లో %చీవష ణవశ్రీష్ట్రఱ%లోని ప్రధాన కార్యాలయంతో వివిధ ప్రాజెక్టులతో పనిచేస్తోంది, %=వస్త్రవ.చీశీ%.725, తెలంగాణలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సహకారం ద్వారా ఈ ప్రాజెక్టును నిర్వహిస్తోంది మా ట్రస్ట్ ఆరోగ్య కార్డుతో లభించే సేవలు ఉచిత %ూాణ% కన్సల్టేషన్లు, డయాగ్నస్టిక్ పరీక్షలపై డిస్కౌంట్లు 50%,చికిత్స ఖర్చులపై రాయితీలు 50%, ఉచిత ఆరోగ్య శిబిరాలు మరియు అవగాహన కార్యక్రమాల్లో ప్రాధాన్యతమా సంస్థ ద్వారా అత్యవసర వైద్య సహాయానికి మార్గనిర్దేశ%శీ.
డాక్టర్ తారున్ కుమార్ రెడ్డి (క్రిటికల్ కేర్),%ణతీ.ఖ.జ.ఎశీష్ట్రఱుఅ% రెడ్డి (%వీూ% జనరల్ సర్జన్)డాక్టర్ ఎ. చంద్రికా రెడ్డి (ఎంఎస్ జనరల్ సర్జన్),డాక్టర్ రామకృష్ణ (ఎండి జనరల్ మెడిసిన్),డాక్టర్ పాద్మాజా (క్రిటికల్ కేర్) మా కార్డు పొందడానికి అర్హులు




1. వికలాంగులు
2. అనాథలు
3. అన్ని బిపిఎల్ హెూల్డర్లు
4. ఒంటరి మహిళలు
5. డెస్టిట్యూట్స్
6. తక్కువ ఆదాయ కుటుంబాలు
7. క్రమమైన ఆరోగ్య సంరక్షణకు నోచుకోలేని వ్యక్తులు

గుర్తింపు ఆదాయ పత్రాలు (అవసరమైతే) మా కార్డు కు ఎలా దరఖాస్తు చేయాలి మే 15%ష్ట% – ఆగస్టు 15, 2025 మధ్య అన్ని మండలాలలో పంచాయతీ కార్యాలయం మా నమోదు కేంద్రాన్ని సందర్శించండి.
తద్వారా అవసరమైన పత్రాలు (గుర్తింపు కార్డు,ఆదాయ ధ్రువీకరణ మొదలైనవి) తీసుకురావాలి. మా లక్ష్యం
ఆర్థిక సమస్యల కారణంగా ఎవ్వరూ మౌలిక ఆరోగ్య సేవలకు, చట్టపరమైన సేవలు దూరంగా ఉండకూడదు అనే నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. మనమంతా కలిసి ఆరోగ్యవంతమైన, చట్టపరమైన సమానత్వమున్న సమాజాన్ని నిర్మించుకుందాం.

# ట్రాఫిక్ డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో 37 మందికి జరిమానా

వరంగల్ సిటీ నీలగిరి వార్త.
వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు లో పట్టుబడిన 37 మందిని కోర్టు లో హాజరు పరుచగా,వరంగల్ సెకండ్ క్లాస్ మ్యెజిస్ట్రేట్ శ్రీ అబ్బోజు వెంకటేశం 48,800/- రూపాయలు జరిమాన విధించి నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ తెలిపారు.

# నూతన బాధితులు చేపట్టిన అడవి శాఖ పరిరక్షణ అధికారిని

**మర్యాదపూర్వకంగా మంత్రి కొండా సురేఖ కలిసిన.**
**నూతన బాధ్యతలు చేపట్టిన అడవి సంరక్షణ అధికారిని డాక్టర్ సి సువర్ణ ఐఎఫ్ఎస్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ప్రధాన సంరక్షణాధికారి(అదనపు బాధ్యతలు)గా డాక్టర్ సీ సువర్ణ నియామకమై, బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈరోజు జూబ్లీహిల్స్ లోని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 1991 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన సువర్ణ ఉమ్మడి ఏపీతో పాటు తెలంగాణలో వివిధ హోదాల్లో పని చేసి అదనపు పీసీసీఎఫ్ గా బాధ్యతలు స్వీకరించిన సువర్ణకి, అటవీ, పర్యావరణ శాఖ తరఫున మంత్రి కొండా సురేఖ గారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అడవుల సంరక్షణకు ప్రాధాన్యత సంబంధించిన అంశాలపై కీలకంగా దృష్టి సారించి ముందుకు వెళ్ళాలని అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ సూచించారు.

# వివాహ మహెూత్సవ సందర్భంగా శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మేయర్ దంపతులు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవములు- 2025 లలో భాగంగా సోమవారం భద్రకాళి దేవస్థానం వరంగల్ యందు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భద్రకాళి అమ్మవారికి నిర్వహించిన అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చిన నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు అంతకుముందు ఆలయానికి చేరుకున్న మేయర్ దంపతులతో పాటు పద్మశాలి సంఘ సభ్యులకు అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్ గుప్తా జన్మదిన సందర్భంగా

**ఆరోగ్యం క్షీణించిన మహిళకు వీల్ చైర్ ఆర్థిక సాయం**



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్ గుప్తా జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలో రామన్నపేటలో కందిమల్ల మాధవి ఆరోగ్యం క్షీణించి మంచానికి పరిమితమై కదల లేని పరిస్థితుల లో వీరికి ఒక వీల్ చైర్ 50 కిలోల బియ్యం మరియు పదివేల రూపాయల నగదు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం అందరి సహకారాలతో వరంగల్ జిల్లా అధ్యక్షులు పుల్లూరు మధు జాతీయ కార్యవర్గ సభ్యులు న్యూఢిల్లీ గట్టు మహేష్ బాబు మహిళ జిల్లా అధ్యక్షురాలు వల్లాల శైలజ గారు ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి సురేష్ వైస్ ప్రెసిడెంట్ మంచాల విజయ్ వ్యాపార వేత్త ఆకారపు శశిధర్ వ్యాపారవేత్త ఆకారపు అనిల్ గారు మరియు నూక సందీప్ కుమార్ %=వీూ% సత్యం పాల్గొన్నారు.